# విద్యార్థి



## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

2వ పేజీలో...

- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత





## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి30 :** జాతిపిత, స్వాతంత్య్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమం త్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

## వీసాలపై ట్రంప్ దృష్టి



2వ పేజీలో...

- -గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం
- -7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు

**వాషింగ్టన్, జనవరి30:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది.



## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి,జనవరి30 :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

- -పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం
- -పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సిఎంచంద్రబాబు

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి30:** రాష్ట్రంలో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 19,580 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు మూడవ సమావేశం ముగిసింది. మూడు నెలల్లో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరుగనుంది.



## 15 ప్రాజెక్టులకు.. రూ.44,776 కోట్ల పెట్టుబడులు

4వ పేజీలో...

## ఏపీలో వాట్సాప్ సేవలు

-ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను సంప్రదించాలి



2వ పేజీలో...

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

-హిమాచల్ సీఎంతో భట్టి విక్రమార్క భేటీ

2వ పేజీలో...



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి30:** రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్నిపెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి.

## 27 ఎకరాల్లో.. ఉస్మానియా ఆసుపత్రి

- -రూ. 2వేల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి
- -30 డిపార్టుమెంట్‌లు, 2వేల పడకలు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30:** హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది.

2వ పేజీలో...

-మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు



## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

2వ పేజీలో...

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా

2వ పేజీలో...

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30:** జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా..



ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడికక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు. మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం-1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు. 'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కో దానికి చెందిన 2,000 మందికి పైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సికా ఎం.వాఘన్ పేర్కొన్నారు. ఇక హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ' రీసెర్చి, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలని ఆమె సూచించారు. అమెరికాలో ఉద్యోగులకు కొదవ లేదని జెస్సికా పేర్కొన్నారు. ఒక్క స్టెమ్ డిగ్రీలు పూర్తి చేసి.. ఆయా రంగల్లో పనిచేయకుండా.. లేదా ఉద్యోగాలకు దూరంగా ఉన్నవారి సంఖ్యే 20 లక్షలు ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు వీరందరి చిట్టా రాబడుతున్నారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

**మొదటిపేజీ తరువాయి...**

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తావే చేశామని చెప్పడవే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. కేం ద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృ త్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్ర మంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబి తాను కేంద్రం అఖిలపక్షానికి అందిం చింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడిం చింది. ఆ జాబితాను అఖిలపక్షం ము ందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన



అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఏపీలో వాట్సాప్ సేవలు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: ఆంధ్రప్రదేశ్‌లో వాట్సప్ సేవలను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఇక నుంచి ప్రభుత్వ ధృవ పత్రాలన్నీ వాట్సప్ ద్వారానే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వాట్సప్ సేవల కోసం నెంబర్‌ను విడుదల చేశారు మంత్రి లోకేష్. వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను అనౌన్స్ చేశారాయన. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది ఏపీ సర్కార్. మొదటి విడతలో 161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారు. ఈ తొలి విడతలో దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందిస్తారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పని చేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేటస్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందాలనుకునే వారి కోసం ప్రభుత్వం ఒక నెంబర్ అనౌన్స్ చేసింది. 9552300009 ద్వారా వాట్సప్‌లో ప్రభుత్వ సేవలను పొందవచ్చునని మంత్రి లోకేష్ తెలిపారు.

# 27 ఎకరాల్లో..ఉస్మానియా ఆసుపత్రి



**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. 30 డిపార్ట్‌మెంట్‌లు, 2వేల పడకలు, ఫిజియోథెరపీ, డెంటల్, కాలేజ్‌లు, హాస్టల్ వసతితో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. అడ్డంకులు దాటుకొని శంకుస్థాపనకు సిద్ధం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి..స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మనం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.

# సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించండి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో గల ఇందిరా నగర్ ప్రాంతంలో పలు వీధుల్లో మురికి నీటి కాల్వలు మరియు సిసి రోడ్లు లేక గత 16 సంవత్సరాలుగా కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శికి ప్రజలు విన్నవించుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ప్రతి ఇంటి యజమాని స్వంత పైసలతో మురికి నీటి పారుదల సౌకర్యం కోసం పైపులైను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన పనుల్లో భాగంగా మొదటగా మురికి నీటి కోసం కాలువలు నిర్మించాలని, ?తర్వాత సిసి రోడ్లు వేయాలి అని ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యలను గ్రామ



కార్యదర్శి గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

అద్భుతం..అంటూ భక్తకోటి ప్రయాగ్ రాజ్‌కు క్యూకట్టింది. ఇప్పటికే అక్కడ ఇసుకేస్తే రాలనంత జనం. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్. బుధవారం మౌని అమవాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులు వస్తారని అంచనా వేసి మరీ ఏర్పాట్లు చేశారు. కానీ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా..ప్రజలు మాత్రం క్రమశిక్షణ అలవర్చుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారు జామున పరిస్థితి తొక్కిసలాటకు దారితీసింది. జరగరాని అపచారం జరిగింది. ప్రశాంతంగా సాగుతున్న కుంభమేళా మహావిషాదం నింపింది. కనీసం 30 మంది మరణించారని, మరో 50 మంది క్షతగాత్రులు అయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటన విషాదకరం. వారి కుటుంబాల కు తీరని లోటు. అలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ సహా సమాజ్‌వాదీ పార్టీ రాజకీయాలు చేయడం దారుణం. కుంభమేళాలో విఐపి సంస్కృతి వల్లనే ప్రమాదం జరిగిందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యమంటూ గగ్గోలు పెట్టారు. కుంభమేళాలోమునిగినా మోడీ, అమిత్ షాలు నరకానికి పోతారని ఖర్గే శాపనార్థాలు పెట్టారు. యోగి రాజీనామా చేయాలని యూపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఏర్పాట్లు సక్రమంగా లేవని నిందించారు. ఇలా ఎంతగా రాజకీయం చేయాలో అంతా చేశారు. నిజంగానే ఇక్కడ కించిత్ కూడా లోపం లేదు. ఏర్పాట్లలో పొరపాట్లు లేవు. ప్రజల తొందరపాటు కారణంగా, గందరగోళం కారణంగా దుర్ఘటన జరిగింది. ఆ తరవాత అంతా సద్దు మణిగింది. దాదాపు మూడున్నర కోట్ల మంది ఒక్కరోజే పుణ్యస్నానాలు చేసినట్లుగా చెబుతున్నారు. ఇంత పెద్ద మహాజాతరలో జరిగిన ఘటనను కూడా రాజకీయం చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. యూపి సిఎం రాజీనామా చేయాలనడం అజ్ఞానం తప్ప మరోటి కాదు. జాతరలు, కుంభమేళాలు, సముద్ర స్నానాల సమయంలో సంయమనంతో సాగాల్సి ఉన్నా అలా జరగలేదు. కోట్లాది మంది వస్తారని తెలిసీ..ప్రజలు ఉరుకులు పరుగులు తీయడంతో జరగరాని దుర్ఘటన జరిగింది. ప్రయాగరాజ్ మౌని అమవాస్య వేళ జనమహాసంద్రంగా మారింది. నిజానికి మంగళవారం మధ్యాహ్నానికే 2.39కోట్లమంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు సమాచరం వచ్చింది.. మామూలుగా రోజుకు కోటిమంది వస్తేనే త్రివేణి సంగమ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటిది ఒక్కరోజే 2కోట్ల 39లక్షలమంది రావడంతో..ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే అన్నిదారులు కిటకిటలాడాయి. ఇంత భారీగా భక్తులు క్యూకట్టడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇక భక్తులు రైల్వేస్టేషన్, బస్టాండ్,.. ఇలా పలుమార్గాల్లోనుంచి త్రివేణి సంగమం చేరుకోవాలంటే 10నుంచి 12కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ఎంతగా జనం వచ్చారో అర్థం చేసుకోవచ్చు. జనవరి 13న ప్రారంభమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్..మొదటి రోజునుంచే బారీ భక్తజనం పోటెత్తింది. తొలిరోజే పౌష్ పూర్ణిమ కావడంతో మొత్తం 1 కోటి 65 లక్షల మంది స్నానాలు చేసినట్లు లెక్కలు వచ్చాయి. అలా ఇప్పటివరకు దాదాపు 17కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు లెక్కలు చెబుతున్నాయి. డిజిటల్ కెమెరాల ద్వారా కౌంటింగ్ కొంచెం తేలికైంది. యూపీ ప్రభుత్వం ఈ ఏడాది నగరవ్యాప్తంగా 2700 కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 1800 కెమెరాలను జాతర ప్రాంతంలో ఏర్పాటు చేశారు. 1100 పర్మినెంట్ కెమెరాలు కాగా, మిగిలిన700 తాత్కాలిక కెమెరాలు. 270 కంటే ఎక్కువ కెమెరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇన్‌స్టాల్ చేశారు. లెక్కింపు పక్రియ ఎలా ఉంటుందంటే..ఓవ్యక్తి కమెరా సర్కిల్‌లోకి రాగానే ఆటోమేటిక్‌గా కౌంట్ చేయబడతాడు. ఏఐ కెమెరాలు ప్రతి నిమిషానికి డేటా అప్‌డేట్ చేస్తూ ఉంటాయి. మొత్తం మూడు విధాలుగా ఈలెక్కింపు పక్రియ ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ చేరుకునేందుకు 7ప్రధాన మార్గాలు ఉన్నాయి. అక్కడి నుంచి త్రివేణి సంగమానికి చేరుకునేందుకు మొత్తం 12 మార్గాలను ఏర్పాటు చేశారు. ఈసారి క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ సురక్ష యాప్‌ను యూపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డ్యూటీ చార్ట్‌లు, రూట్ ప్లానింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పాంటూన్ బ్రిడ్జ ఏర్పాట్లతో పాటు క్రౌడ్ కంట్రోల్ ప్లాన్‌లు వంటివన్నీ ఉన్నాయి. బుధవారం మౌని అమవాస్య కావడంతో దాదాపు 8 నుంచి 10కోట్ల మంది భక్తజనం వస్తారని అంచనా. అందుకు తగ్గట్టుగానే భారీ బందోబస్తు, వసతి సౌతర్యాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిరంతరంగా అందుబాటులో ఉండేలా భద్రతా బలగాలను మోహరించి..ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత ఏర్పాట్లును పకడ్బందీగా చేసింది. మౌని అమవాస్యలో స్నానమాచరిస్తే పాపాలన్నీ హరిస్తాయని భక్తుల నమ్మకం. అందుకే అఘోరాలు, సామాన్యులు, నాగ సాధువులు, ఇతర సాధువులు ప్రయాగ్‌రాజ్ వెళ్లి స్నానమాచ రిస్తారు. ఈ శుభ ముహూర్తంలో పుణ్యస్నానం ఆచరించాలని చాలా మంది ఆసక్తిగా ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఈ పవిత్రమైన రోజున గంగా స్నానం చేస్తే ఎంతో పుణ్యం దక్కుతుందని భక్తుల నమ్మకం. మౌని అమావాస్య రోజు మౌన వ్రతం పాటించే సంప్రదాయం ఉంది. సాధకులు ఈ రోజున మౌనంగా ఉపవాసం పాటిస్తారు. ఇది ప్రధానంగా స్వీయ నియంత్రణతో పాటు మానసిక ప్రశాంతత కోసం చేస్తారు. ఈ ఉపవాసాన్ని రుషులు, సాధువులు కూడా ఆచరిస్తారు. ఎందుకంటే మౌనంగా ఉండటం వల్ల మనస్సును నియంత్రించడంతో పాటు ధ్యానంలో ఏకాగ్రత వస్తుంది. మౌని అమావాస్య ఉపవాసం కేవలం మతపరమైన ఆచారం మాత్రమే కాదు, స్వీయ నియంత్రణ, ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక శాంతిని పొందే అవకాశాన్ని కూడా అందిస్తుంది. అంతటి ప్రాముఖ్యం ఉంది కాబట్టే భక్తులు మౌని అమవాస్యలో త్రివేణిసంగమంలో స్నానమాచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు కోట్లాదిగా తరలివచ్చారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట మహా విషాదాన్ని నింపింది.



సూర్యాపేట, యదార్థవధి ప్రతినిధి, జనవరి 30: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పై అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ ద్వారా ఆర్డీఓ లతో, తహసీల్దార్ లతో, ఎంపిడిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ని జనవరి 29 నాడు విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 3 నాడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని,ఫిబ్రవరి 10 నామినేషన్లు వేయుటకు చివరి రోజు , ఫిబ్రవరి 11 నాడు నామినేషన్లు స్క్రూటిని, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి రోజు, ఫిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ , మార్చి 3 నాడు ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని,జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ పి డి వివి అప్పారావు, డి పి ఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, ఎలక్షన్ డిటి వేణు,ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ డ్రైవర్ రవి.. భాస్కర్ రావు ఫేక్ ఐడి కార్డు తయారు చేసినట్లు ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఈ క్రమంలో డ్రైవర్ రవిని కూడా ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ అదుపులోకి తీసుకుంది. రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న భాస్కర్ రావు, డ్రైవర్ రవిని ఇంటెలిజెన్స్ ఫిర్యాదుతో సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలన్నీ సచివాలయం నుంచే నడుస్తుంటాయి. సీఎం, మంత్రులు, విభాగాధిపతులు అంతా ఇక్కడే ఉన్న నేపథ్యంలో ఎంట్రీపై కొంత నియంత్రణ ఉంటుంది. ఉద్యోగులతో పాటు మంత్రులను కలవాలనుకునే విసిటర్స్.. ఓ పద్ధతి ప్రకారం పాసులు తీసుకుని లోపలికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఇటీవలి కాలంలో అన్ని ఫ్లోర్లలో విజిటర్స్ సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఈ క్రమంలో పాసులు ఉన్నవారినే లోపలికి అనుమతిస్తూ నిఘాను పెంచారు సచివాలయ భద్రతా సిబ్బంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల పేరుతో నకిలీ ఐడెంటిటీ కార్డులతో కొందరు వ్యక్తులు లోపలికి వెళ్తున్న విషయం బయటకు వచ్చింది. కొంతమంది ఫేక్ ఐడెంటికీ కార్డుతో లోపలికి ప్రవేశించి ఎంతో దర్జాగా సెక్షన్ ఆఫీసుల్లో తిరుగుతూ దందాలు చేస్తున్న పరిస్థితి. ఈ విషయం సచివాలయ భద్రతా సిబ్బంది దృష్టికి వచ్చింది. దీంతో ఇంటెలిజన్స్ అధికారులు ఎంతో చాకచక్యంగా నకిలీ ఉద్యోగులను పట్టుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ మీడియా సమావేశంలో ఉద్యోగి పేరిట హల్‌చల్ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తే అసలు విషయం బట్టబయలైంది. నకిలీ ఐడెంటిటీ కార్డుతో చలామణి అవుతున్న విషయం బయటపడింది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ అనే వ్యక్తి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగిగా నకిలీ ఐడెంటిటీకార్డు తీసుకుని సెక్షన్‌లో దర్జాగా తిరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ గుర్తించారు. ఇతనికి సహకరించిన రవి అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు పోలీసులు.

# అడవిలో.. కలెక్టర్

### అడవులన ఏ విధంగా రక్షించుకోవాలి అనే దానిపై అవగాహన చర్యలు

### పులిగుండాలను ఏకో టూరిజం ప్రాంతం ప్రారంభించేందుకు చర్యలు

భద్రాచలం, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: అడవులను రక్షించుకోవాలి..నేచురల్ అందాలను ఆస్వాదిస్తూ..సహజమైన ప్రకృతి గాలిని పీల్చుకుంటూ ఆహ్లాదంగా గడపాలని జిల్లా కలెక్టరు అడవిలో తిరిగాడు. అటవీ ప్రాంతంలో సందర్శకులకు ఎలాంటి వసతులు ఉండాలి, అడవులను ఏవిధంగా సంరక్షించుకోవాలి, (ఎకో) ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చేసి ఖమ్మం జిల్లా కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెనుబల్లి మండల పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పులి గుండాల ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవి మార్గం గుండా కాలినడకన గుట్టల పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫారెస్ట్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగం తో ఆహ్లాదకరంగా ఉన్న అటవీ ని చూసి టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి చూపారు. అడవులను సంరక్షిస్తూ, ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువుల నుండి జాలువారే నీళ్లతో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సందర్శించి ఆనందంగా గడిపేలా చర్యలు చేపడతామని, చెరువులో సంచరించే పక్షులు, పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తూ త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# ఇద్దరు ఉపాధి హామీ కూలీలు దుర్మరణం







హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకం కింద వందరోజుల పనిలో భాగంగా ఉపాధి హామీ పనికి వెళ్లిన ఇద్దరు మహిళలు బండరాళ్లు కూలడంతో అక్కడికక్కడే మృతి చెందారు,వీరిద్దరూ తల్లి కూతుర్లు కావడంతో కుటుంబంతోపాటు గ్రామంలోని వారందరూ శోక సముద్రంలో మునిగారు. వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామ శివారులోని సంజీవరాయ గుట్టకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బండ రాళ్ళు కూలీల పైకి పడడంతో కందారపు సరోజన (50), అన్నాజి మమత (30) అనే యిద్దరు తల్లి కూతుళ్ళు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామం విషాద ఛాయలు అలుముకున్నాయి ,వీరితో పాటు ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా యిందులో ఇంద్రాల స్వరూప కాలు నుజ్జు నుజ్జు అయింది. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సిఐ శ్రీనివాస్ ఎస్సై విజయ భాస్కర్ లు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. సహచర కూలీలు తెలిపిన ప్రకారం ముందురోజు నీళ్ళు పట్టడం వల్లనే బండ రాళ్ళు కూలినట్లు తెలుసుకున్నారు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డెడ్ బాడీలను ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. మృతి చెందిన కూలీలకు రెండు లక్షల చొప్పున ప్రభుత్వం ఉపాధి హామీ కింద నష్టపరిహారం చెల్లిస్తుందని ఉపాధి హామీ జిల్లా పిడి జయదేవ్ తెలిపారు. ఉపాధి హామీ కూలీల మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ తో మంత్రి మాట్లాడారు. ఉపాధి హామీలో ఇద్దరు మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన ,గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారు. భారతదేశంపై చెరగని ముద్ర వేశారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దాం.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: జీజీహెచ్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) అభివృద్ధి సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిర్వహించారు. పిడియాట్రిక్ వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు, ఓటీ వెనుక వైపున గల లీకేజిలు, ఎస్.ఎన్.సీ.యూలో సీలింగ్ మరమ్మతులు, సూపరింటెండెంట్ ఛాంబర్ ప్రక్కన గల రూమ్లలో పైకప్పు మరమ్మత్తు, ఓ.పి గేట్ – 1 ముందు నుండి ఎమర్జెన్సీ వార్డు వరకు గల ఖాళీస్థలంను ద్విచక్ర వాహనాల పార్కింగ్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, అత్యవసర పేషెంట్లను మెరుగైన చికిత్సల కొరకు జీజీహెచ్ నుంచి ఉస్మానియా / గాంధీ ఆసుపత్రికి తరలింపు కొరకు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాటు అంశాలపై చర్చించారు. క్లీనింగ్, ఇతర పనులు సంబంధిత శాఖల అధికారులతో చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య అధికారి రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టోరేజ్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్న మేఘా ఇంజనీరింగ్ రూ.10,300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మేఘా సంస్థ ప్రతిపాదన సమర్పించింది. అలాగే అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు ఏర్పాటుకు యాన్పరీ లిమిటెడ్‌కు ఆమోదం ముద్ర పడింది. రూ.972 కోట్లతో అనంతపురంలో అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వీటితో పాటు రూ.1163 కోట్ల పెట్టుబడితో సత్యసాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ లిమిటెడ్ ప్రాజెక్టుకు సమావేశంలో ఆమోదం లభించింది. 201 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎకోరిన్ సంస్థ ప్రతిపాదనను ఎస్ఐపీబీ ఆమోదించింది. కర్నూలు జిల్లాలో రూ.4435 కోట్లతో ఆయానా రెన్యుబుల్ పవర్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది. యాంపిన్ సంస్థ రూ.3142 కోట్లతో ఏర్పాటు చేయనున్న 350 మెగావాట్ల పవన సౌర విద్యుత్ ఎ÷-లాంట్‌కు ఓకే చెప్పారు. రూ.3456 కోట్లతో 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్ఏఈఎల్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర పడింది. రూ.2 వేల కోట్లతో అనంతపురంలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు టాటాపవర్‌కు పచ్చజెండా ఊపారు. కాకినాడలో ఫెర్టిలైజర్ ఎ÷-లాంట్ విస్తరణకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అనుమతి లభించింది. రూ.1535 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అలెప్‌కు రూ.305 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు అనుమతి లభించింది. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం పడింది. పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సీఎం సూచించారు. దావోస్‌లో ఆసక్తి చూపిన డీపీ వరల్డ్, ఏపీ ముల్లర్ మార్క్స్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలని తెలిపారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సీఎం సూచనలు చేశారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# విశాఖకు చేరుకున్న కేంద్ర మంత్రులు

## ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు





అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినతర్వాత తొలిసారిగా కేంద్ర ఉక్కు శాఖామంత్రి కుమార స్వామి, కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విశాఖకు వచ్చారు. ఈ సందర్భంగా విశాఖ ఎయిర్‌పోర్టులో వీరికి కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, కూటమి నేతలు, కార్యకర్తలు అందరూ కూడా విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులో కేంద్ర మంత్రులకు కూటమి మహిళ నేతలు, కార్యకర్తలు పూల వర్షం కురిపించారు. అనంతరం అక్కడి నుంచి స్టీల్ ప్లాంట్‌కు బయలుదేరారు. మార్గ మధ్యలో కూడా కేంద్రమంత్రులకు కూటమి పార్టీ నేతలు గజమాలలు వేసి స్వాగతం తెలిపారు. షీలా నగర్ వద్ద కేంద్ర మంత్రులు కుమార స్వామి, శ్రీనివాస వర్మలకు గజమాలతో సగౌరవంగా స్వాగతించారు. కాసేపట్లో స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రులు చేరుకోనున్నారు. స్టీల్‌ప్లాంట్ పరిపాలన భవనం వద్దకు చేరుకోనున్న కేంద్రమంత్రులు అక్కడ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటామనే దానిపై కేంద్రమంత్రులు స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ తర్వాత తొలిసారి కేంద్రమంత్రులు పర్యటిస్తున్న నేపథ్యంలో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మరోవైపు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయాలని ఉక్కు కార్మిక సంఘాలు కోరుతున్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయమని ప్రకటన చేయాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దంటూ గత1449 రోజుల నుంచి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. స్టీల్ ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్రం మంత్రులు ప్రకటన చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి3: ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్కార్ విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. దీనికోసం ఈ ఏడాది డిసెంబరు 31 వరకు గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వీటిపై గ్రామ వీఆర్‌వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్‌డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్‌ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారు. ఇదిలాఉండగా, గతంలో జగన్ సర్కారు వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు,అసలు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చునని రె వెన్యూశాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది. ఇంటిస్థలాల క్రమబద్ధీకరణకు ఎంపికై న వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను రెండు వాయిదాల్లో చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. సీఎఫ్ఎంఎస్‌లో ఫీజులు చెల్లింపు ఉంటుందని రెవెన్యూశాఖ తెలిపింది. భూముల బేసిక్ విలువను జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారని పేర్కొంది.

## గద్దర్ విమర్శిస్తే సహించేది లేదు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి30: గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహాశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేడ్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఫిబ్రవరి 4న క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ, బయో ఎంజైమ్ ఫౌండేషన్ ప్రారంభిస్తామని, జీవన వైవిధ్య సదస్సు నిర్వహిస్తామని మిర్యాలగూడ బోధి ఆయుర్వేద వైద్య సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పండిట్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక వైద్యశాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి 12 జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. క్యాన్సర్ (రాచపుండు)వ్యాధి నివారణకు ఆయుర్వేదంలో మొదటి నుంచి మూలికా వైద్య ముందని ఆయన తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు తాను సిద్ధం చేసిన మందులను రోగులు శిబిరంకు వచ్చి తీసుకోవాలని, సహకరించాలన్నారు. తన వైద్యంతో క్యాన్సర్ రోగులకు చికిత్స అందించి ఆరోగ్యం మెరుగు పర్చానని ఆయన తెలిపారు. అదేవిధంగా బుధ, గురు, శుక్రవారం శిక్షణ కూడా ఇస్తానని తెలిపారు. రసాయన ఎరువులు వాడకం, మందులు వాడటం వల్లనే క్యాన్సర్ తదితర రోగాలు వస్తున్నాయని సాధ్యమైనంత వరకు వాటిని నివారించాలని ఆయన కోరారు. ప్రకృతి పరంగా లభించే కూరగాయలు, ఫలాలు, ఆకుల నుండి తయారయ్యే మందులు ఉత్తమమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి. చిట్టిబాబు అన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మందులు తీసుకుని ఆరోగ్యవంతులు కావాలని ఆయన కోరారు.

## శిశు మరణాల పై సమీక్ష సమావేశం




జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: జగిత్యాల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2024 ఏప్రిల్ నెల 1వ తారీకు నుండి ఇప్పటివరకు జరిగిన 104 చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్, ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు. ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ డిఎస్ఓ తిరుపతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత విద్య పైన అవగాహన సదస్సు



కమాన్‌పూర్, జనవరి 30: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కస్తూర్బా బాలికల పాఠశాల నందు మహిళా సాధికా రత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేట ర్ దయా అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, పిల్లల హక్కులు మరియు చట్టాలు, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు , అంగన్వా డీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్ , పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుశీల, ఉపాధ్యాయులు సుమలత, సునిత, కావ్య, అనుశ్రీ, బాలల పరిరక్షణ కమిటీ సభ్యురాలు వంగల శ్యామల, కమ్యూనిటీ ఎడుకేటర్ బి. శ్యామల, విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

ఏలూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30,: వైసీపీ ప్రభుత్వంలో బాధితులుగా ఉన్న వారి విషయంలో చంద్రబాబు సానుకూల ధృక్పదంతోనే ఉన్నారు.. వారిలో కొందరికి నామినేటెడ్ పదవులు కూడా కట్టబెడుతున్నారు.. అయితే పార్టీ కేడర్ని ఇబ్బందులకు గురి చేసిన వారి విషయంలోనూ సాఫ్ట్ కార్నర్ చూపించడం సొంత పార్టీ నేతలకు మింగుడు పడటం లేదంట. దాంతో వారి విషయంలో కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్న ఒత్తిడి పెంచేస్తున్నారంట.వైసీపీ ప్రభుత్వంలో మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం ధ్వంసం, చంద్రబాబు నివాసంపై దాడి వంటి దౌర్జన్యాలు ఎన్నో జరిగాయి. అప్పటి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణం రాజుని వైసీపీ సర్కారు తీవ్రంగా వేధించిందన్న ఆరోపణలున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వంపై పోరాటం చేసి సీఐడీ కస్టడీలో టార్చర్ అనుభవించిన ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పట్లో తనపై దాడి చేసిన వారిపై కేసు పెట్టారు. అయితే ఈ కేసులో ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, పీఎస్సార్ ఆంజనేయుల్ని ఏ1, ఏ2లుగా చేర్చిన ప్రభుత్వం ఇప్పటివరకూ వారిని అరెస్టు చేయలేదు. అలాగే విచారణకు సైతం పిలవడం లేదు. ఈ వ్యవహారాన్ని జీర్ణించుకోలేకపోతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందంటూ పరోక్షంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు.ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, పీఎస్సార్ ఆంజనేయుల్ని ఎందుకు సస్పెండ్ కూడా చేయడం లేదో ప్రశ్నించాల్సిన వారిని త్వరలోనే ప్రశిస్తానంటూ రఘురామ టీజర్ రిలీజ్ చేశారు. దీంతో చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు కచ్చితంగా వారిపై ఏదో ఒక చర్య తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. తాజాగా ఇదే పార్టీలో ఉంచడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో పార్టీలోనూ అంతర్గతంగా ఎమ్మెల్యేనా, డిప్యూటీ స్పీకరా తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెనిగండ్ల రాము ఎన్నారై. ఆయనకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో పాటు పార్టీలో బలమైన నేతల అండ ఉందంట. అందుకే ఈ కేసుకు సంబంధించి చర్యల విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోందంటున్నారు. అయితే తన యువగళం పాదయాత్రలో రెడ్ బుక్ ప్రకటన చేసిన టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్.. రెడ్‌బుక్‌లో నోట్ అయిన వారిని ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదంటున్నారు. విదేశాల్లో కూడా అదే చెప్పుకొస్తున్నారు. గత ప్రభుత్వం అక్రమాలపై ఒక్క సారిగా విచారణలు జరిపి చర్యలు తీసుకోవాలంటే లా అండ్ ఆర్డర్ పోలీసులు సరిపోరని, కాలక్రమేణా అందరిపై చర్యలుంటాయని స్పష్టం చేస్తున్నారు.ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు అదే విషయాన్ని పదేపదే విషయాన్ని చెప్తున్నప్పటికీ.. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోతున్నా చర్యలు ఎప్పుడు తీసుకుంటారని కూటమి శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. మరి ఆ కన్‌ఫ్యూజన్‌కి కూటమి పెద్దలు ఎప్పుడు తెర దించుతారో అని మిత్రపక్షాల కేడర్ ఉత్కంఠగా ఎదురుచూస్తుంది.

# డీజిఎం పర్సనల్ రమేష్ సేవలు ప్రశంసనీయం

**ఏరియా సేవా కార్యదర్శి షేక్ షాకీరా**

**ఏరియా ఉత్తమ అధికారి రమేష్ ని సత్కరించిన సేవా సభ్యులు**

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రెండువేల ఇరవై ఐదు జనవరి యిరవై ఆరు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం చేతులమీదుగా సన్మానం , ప్రశంస పత్రం అందుకున్న మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్ ని గురువారం సాయంత్రం మణుగూరు ఏరియా సింగరేణి వైఫ్స్ అసోసియేషన్ సేవా ఆధ్వర్యంలో శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా సేవా కార్యదర్శి షేక్ షాకీరా రవూఫ్ మాట్లాడుతూ నిజాయితీకి నిలువుటద్దం రమేష్ ని సంస్థ పట్ల అంకితభావం తో పాటు బాధ్యతగల అధికారిగా మణుగూరు ఏరియాలో యాజమాన్యానికి కార్మిక సంఘాలకు కార్మికులకు మధ్య తలలో నాలుకలా ఒక వారధిగా పనిచేస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని పీవీ కాలనీలో సేవా కార్యాలయ నిర్మాణంలో కూడా రమేష్ సహకారం మరువలేనిదన్నారు.సింగరేణి ఉన్నతాధికారుల అభినందనలు అందుకోవటం ప్రశంసనీయమని ఉద్యోగపర్వంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు ఈ సందర్భంగా రమేష్ కి ప్రశంసాపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరియా సింగరేణి సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవహరించగా ఏరియా సేవాసభ్యులు ఎస్.కె షాకిరా, సంధ్య, మాధవి, శోభ, కతార్, రమా, రేణుక,ఎం సత్య, హేమ, బి సత్య, కనక లక్ష్మి, మాధవి, రాయుడు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కోసం ప్రత్యేక సిటీని నిర్మించాలని తలపెట్టింది. రానున్న రోజుల్లో టెక్ రంగంలో మంచి అభివృద్ధికి అవకాశం ఉన్న డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణల కోసం ఒక హబ్‌ను ఏర్పాటు చేయాలనే భావిస్తోంది. ఇందుకోసం.. సముద్ర తీర పట్టణం విశాఖకు సమీపంలో ప్రతిష్టాత్మకమైన "డేటా సిటీ"ని నిర్మించాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ఎన్నికల హామీలో మెజార్టీ ఉద్యోగాలను ఈ ప్రాజెక్టు ద్వారానే నెరవేర్చాలని భావిస్తోంది.విశాఖపట్నం సమీపంలోని మధురవాడలో 500 ఎకరాల్లో ఈ డేటా సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సిటీ కేంద్రంగానే.. ఐటీలోని విభిన్న కేటగిరీల్లో సేవలందించే ఐటీ సంస్థలకు స్థానం కల్పించనున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు.. హైదరాబాద్ లో సైబర్ టవర్స్ ను నిర్మించారు. దాని కేంద్రంగా అనేక అంతర్జాతీయ ఐటీ సంస్థలకు ఆఫీస్ స్పేస్ కల్పించి.. అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఆకర్షించగలిగారు. సరిగా.. ఇప్పుడు కూడా అలానే విశాఖలో ఐటీ సంస్థలకు భారీ స్థాయిలో ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి తీసుకువచ్చి, పెట్టుబడుల్ని ఆకర్షించనున్నారు. ఈ ఐటీ సిటీ.. టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా ఉండాలనే ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే.. అంతర్జాతీయంగా అనేక దిగ్గజ టెక్ దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం సైతం భూ సేకరణకు కసరత్తు ప్రారంభించింది.ఇప్పటికే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో కొన్ని సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. వాటిలో గూగుల్ ఒకటి. ఈ సంస్థ ఏపీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు చేసింది. ఆ సంస్థ భారీ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తుండగా, ఇందుకోసం 80 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం అందించనుంది. అదే విధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 30 ఎకరాల్లో ఐటీ ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా, ఇక్కడి నుంచి కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించిందిదావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్)లో జరిగిన కీలక చర్చల తర్వాత ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రూపొందించిన డేటా సిటీ కాన్సెప్ట్ ఊపందుకుంది. రాష్ట్రానికి డేటా సెంటర్లు, ఏఐ హబ్‌లను తీసుకురావడానికి లోకేశ్ టెమాసెక్ హోల్డింగ్స్, కాగ్నిజెంట్‌తో సహా ప్రముఖ సంస్థలతో చర్చలు జరిపారు.ఐటీ మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనలో ఐటీ సంస్థలు, డేటా సెంటర్లు, అల్ డీప్ టెక్ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. అందుకోసమే.. ఆయా సంస్థలకు మంచి వసతులు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం.. వైజాగ్ సమీపంలో ఐటీ సంస్థలన్నింటినీ కేంద్రీకృతం చేసేలా ప్రత్యేక ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

# అక్రమ మందు నిల్వలపై డీసీఏ దాడులు

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: తెలంగాణ రాష్ట్రంలోని సెకింద్రాబాద్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తెలిపారు. ఈ దాడి శుక్రవారం ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతంలోని సిద్ధి శ్రీధర్ క్లినిక్‌లో నిర్వహించారు. ఈ దాడిలో 27 రకాల మందులు, ముఖ్యంగా యాంటీబయోటిక్స్, యానల్జిసిక్స్, స్వాధీనం చేసుకున్నారు. ఈ మందులు సరైన లైసెన్స్ లేకుండా నిల్వ చేయడం ద్వారా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టాన్ని ఉల్లంఘించారని అధికారులు తెలిపారు. అధికారులు స్వాధీనం చేసిన మందులను స్వాధీనం చేసుకుని, మరింత విచారణ చేపట్టారు. అనుమతులు లేకుండా మందులను సరఫరా చేసే డీలర్ల పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఇంకొక దాడిలో ఆఅం అధికారులు కొన్ని ఆయుర్వేద మందులను తప్పుదారి పట్టించే ప్రకటనలతో మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. భవాని ఫార్మాస్యూటికల్స్ కంపెనీ తయారు చేసిన 'దవ-టోన్ సిరప్'ను కిడ్నీ రాళ్లను చికిత్స చేయడానికి అని, మన్‌ఫర్ ఆయుర్వేద డ్రగ్స్ కంపెనీ తయారు చేసిన 'శతాపుష్ప ఫ్రూట్ చూర్ణ'ను జ్వరం చికిత్స చేయడానికి అని, ఆల్నా బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన 'కార్డిఫోలియా టాబ్లెట్లు'ను జ్వరం చికిత్స చేయడానికి అని తప్పుదారి పట్టించే ప్రకటనలతో మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రకటనలు డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్స్) చట్టం, 1954ను ఉల్లంఘిస్తున్నాయి.అధికారులు స్పష్టంగా తెలిపారు, నిర్ధారణ చేయని వైద్య ప్రకటనలను ప్రచారం చేయడం చట్టవిరుద్ధం, ఈ చట్టం ప్రకారం శిక్షించబడుతుంది. ఈ దాడులు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో నిర్వహించారు. విచారణ పూర్తైన తర్వాత, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడతాయని అధికారులు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి**

తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కు) రూపంలో తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉప్పల బక్కమ్మ లబ్దిదారులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి చెక్కును అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు మండలంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేష్, ప్రవీణ్,వెంకటేష్ అనిల్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: పర్వతగిరి మండల శ్రీనగర్ క్రాస్ యన్.ఎస్ ఫంక్షన్ హాల్లో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు అత్తమ్మ గుండారపు అమృతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రైతులెవరు అధైర్యపడొద్దు..... అండగా నేనుంటా**

**సాగు నీటి సమస్యను పరిష్కరిస్తా**

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రైతులెవరు అధైర్య పడొద్దని, రైతులకు అండగా నేనుంటానని, రైతుల సాగునీటి సమస్యను పరిష్కరిస్తారని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకు భరోసా కల్పించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామ రైతులు సాగునీటి కోసం ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామ శివారులో గల కాళేశ్వరం లింక్ 2, కాకతీయ వరద కాలువను ఇరిగేషన్ అధికారులు, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..పెగడపెల్లి మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన రైతులకు గత కొన్ని రోజుల క్రితం నుండి సాగునీరు లేక కొంత ఇబ్బంది అవుతున్న విషయం నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఈ నేపథ్యంలోనే అధికారులతో కలిసి కాళేశ్వరం లింక్ 2, కాకతీయ వరద కాలువను పరిశించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నానని, కాకతీయ వరద కాలువ నుండి కాళేశ్వరం లింక్ 2 కెనాల్ కి నీటిని ఇవ్వడం ద్వారా రైతుల పంటల సాగుకు ఇబ్బంది తొలుగుతుందని, నందగిరి గ్రామ రైతుల సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని రైతులు చెప్పడం జరిగిందని ప్రభుత్వ విప్ తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, నందగిరి గ్రామానికి చెందిన కుమ్మరికుంటలో నీరు నింపే విధంగా ఒక తూమును ఏర్పాటు చేయాలని రైతులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, దాన్ని కూడా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని, రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, త్వరలోనే రైతులకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఇటీవల గోదావరిలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఒక టీఎంసీ నీటిని విడుదల చేయించడం జరిగిందని, కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదనే విషయం రైతులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అర్హత ఉండి ఏ రైతులకైతే రుణమాఫీ కాలేదో వారి జాబితాను తీసుకొని వారికి కూడా రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి, రాష్ట్రాన్ని మాజీ సీఎం చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఈ సంధర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నందగిరి పిఏసిఎస్ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర రాములు గౌడ్, చాట్ల భాస్కర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, అమిరిశెట్టి మల్లారెడ్డి, దీకొండ మహేందర్, గాజుల గంగ మల్లేశం, ధనాల సురేష్, తౌటు గంగాధర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, ఉట్కూరి అశోక్ రెడ్డి, పటేల్ మల్లారెడ్డి, వాడె సత్యనారాయణ రెడ్డి, ద్యావ వెంకటరెడ్డి, రమేష్, కుంచె రాజేందర్, ఆకుల విష్ణు, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, పవన్ రెడ్డి, రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయంలో అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: నూతన ఎంపిడిఓ కార్యాల యం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ సమీపం లోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్టిసి బస్సు డిపోకు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు. నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్ ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయి లో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పి సీఈఓ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఏరియా 1 జియం కార్యలయం నందు .భారత ప్రభుత్వ హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను త్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం ఆర్జీ.1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి అద్యక్షతన ఈరోజు జనవరి 30, 2025న అమరవీరుల దినోత్సవం సందర్భముగా ఉదయం 11.00 గంటలకు అందరి ఉద్యోగులచే మౌనం పాటించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యక్తలు తెలియజేస్తూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇదే రోజున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమం అన్ని గనులు మరియు కార్యాలయములో కుడా నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సి.ఎం.ఓ.ఐ ఇంచార్జ్ క్రాంతి, జియం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, బీమా, వసంత్ కుమార్, వీరారెడ్డి, ఉమేష్, అక్బర్ అలీ మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరులకు ఘన నివాళి

### పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: దేశ స్వాతంత్ర్యం సాధన కోసం పోరాడిన సమరయోధులు, అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించి న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని, మన దేశ స్వాతంత్రం కోసం విరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ బండి ప్రకాష్, ఎడి మైన్స్ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివైఎస్ ఓ సురేష్ , డివిహెచ్ ఓ శంకర్, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ

### -గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాలలర్పించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు జాతిపిత గాంధీజీ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మంథని లోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ జీ విగ్రహానికి పూలమాల వేసి నివాలలు అర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, అన్యాయాలకు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలని కొనియాడారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనత గాంధీజీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంథని శ్రీనివాస్, హైసన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాచు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చేస్తుంది. జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ తీసుకున్న ఈ చర్య సార్వత్రిక మానవ తా మూల సూత్రాలకు విరుద్ధమని విదేశీయులు భావిస్తుంటే, అమెరికా జాతీయ మూల సూత్రాలకు అనుకూలమని ప్రాంతీయ అమెరికన్లు సం బురపడుతున్నారు. సొంత దేశ ప్రయోజనాలను కాపాడుకునే చర్యలను ఇతర దేశస్థులు అమానవీయ చర్యలుగా భావిస్తుండటం స్థానిక అమెరికన్లకు మింగుడుపడటం లేదు. ఆ చర్యలు ఆ దేశంలో చట్టసభలకు, న్యాయ పరీక్షకు నిలుస్తా యా? లేదా? అన్నది వేరే విషయం. అయితే, రాజ్యాంగంలోని 14వ సవరణను రద్దుచేసే హక్కు అధ్యక్షుడికి లేదనే వాదన కూడా గట్టిగా వినిపిస్తున్నది. ఎప్పుడో వందేండ్ల కిందటి అప్పటి అవసరాలకు తగ్గట్టుగా ఏర్పాటు చేసుకున్న పౌరసత్వ చట్టాన్ని ఇప్పటికీ అమలుచేస్తూ, అక్రమ వలసదారులను అక్కున చేర్చుకుంటూ, నానాటికీ పెరిగిపోతున్న వారి సంతతికి తోడ్పడే విలువైన అగ్రరాజ్య పౌరసత్వాన్ని అప్పనంగా ఇచ్చేస్తూ పోతే తమ పరిస్థితి ఏమిటనే ప్రశ్నను స్థానికులు లేవనెత్తుతున్నారు. అమెరికన్లలో నిరుద్యోగులు, ఆవాసం లేని వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. 2018, 2019 సంవత్సరాల్లో అప్పుడు అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ అమెరికన్ల అవకాశాలను దెబ్బతీసే జన్మతః పౌరసత్వ హక్కును రద్దు చేయాలన్న వాదనను తెరపైకి తెచ్చారు. కారణాంతరాల వల్ల దానిని అమలుచేసే అవకాశం రాలేదు. అమెరికా కోసం అర్రులు చాచడం గత మూడు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్నది. 1990వ దశకంలో ఐటీ విప్లవం ఊపందుకోవ డంతో సాంకేతిక నిపుణుల కొరత నెలకొన్నది. దీంతో భారతీయులకు అమెరికాలో ఉద్యోగ అవకాశాలు మరింతగా పెరిగాయి. భారీ సంఖ్యలో మేధోవలసలు మొదలయ్యాయి. కానీ అక్కడి జీవన ప్రమాణాలు, విలాసవంతమైన జీవన విధానానికి అలవాటుపడ్డ వలస జీవులు పౌరసత్వాన్ని పొందేవరకు అక్కడే స్థిరపడిపోయారు. చట్టపరంగా పౌరసత్వం పొంది అక్కడి చట్టాలను గౌరవిస్తూ అక్కడివారితో కలిసి మెలసి హుందా గా అమెరికన్ పౌరులుగా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. విదేశీ వ్యామోహంలో పడి కొట్టుకుపోవడమే కాకుండా అమెరికా



సంపద వృద్ధి చేయడం లో మన పాత్ర గురించి గొప్పలు చెప్పుకోవడం మనకు పరిపాటి. నిజానికి వారి అవసరాలకు అనుగుణంగా మన శక్తి సామర్థ్యాలను అమెరికా వాడుకుంటే, దానికి ప్రతిగా మనవారు కూడా అధిక వేతనాలతో డాలర్ల రూపంలో అక్కడే వ్యక్తిగత సంపద సృష్టించుకొని, విలాస జీవితాన్ని గడుపుతూ లాభపడ్డారు. ఇందులో త్యాగనిరతి ఏ మాత్రం లేదు. అమెరికా కార్పొరేట్ చరిత్రలో భారత జాతి ఖ్యాతిని ఇనుమడింపజేసిన సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, శంతను నారాయణ్ లాంటి ఎంద రో హేమాహేమీల అసామాన్య ప్రతిభ మాత్రం మరువలేనిది. పౌరసత్వానికి సంబంధించిన కార్యనిర్వాహక ఆదేశం ఉద్దేశం సరైన పత్రాలతో చట్టపరంగా ఇమిగ్రేషన్ పొందిన వారిని ఇబ్బంది పెట్టడం కాదని, అక్రమ వలసదారులపై వేటు వేసే ప్రధాన ఆయుధంగా ట్రంప్ దీన్ని వాడుకుంటారని శ్వేతసౌధం వివరణ ఇచ్చింది. ఆ మాటకొస్తే జో బైడెన్ ప్రభుత్వం 1,500 మంది అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించి భారతదేశానికి తిప్పి పంపింది. ఆ సమయంలోనూ ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా బహిష్కరించిన మొత్తం అక్రమ వలసదారుల సంఖ్య 2,70,000. ఇప్పటికీ సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న కోటిన్నర మందిలో భారతీయుల సంఖ్య ఏడున్నర లక్షలుగా చెప్ప నారు. మెక్సికో, కెనడా, లాటిన్ అమెరికా, సాల్వెడార్, ఇండియా దేశాల అక్రమ వలసదారులే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వీసా దరఖాస్తుల ప్రక్రియను మరింత కట్టడి చేసే నిర్ణయాన్ని కూడా ట్రంప్ తీసుకున్నారు. 'బర్త్ టూరిజం' ముసుగులో మరో మాయాజాలం కొనసాగుతున్నది. తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించాలన్న ఉద్దేశంతో ఉన్నత స్థితిలో ఉన్న కొందరు భారతీయ మహిళలు (ఇతర దేశస్థులు కూడా) డెలివరీ సమయానికి అమెరికా సందర్శనకు బయలుదేరుతారు. ప్రసవానంతరం తిరిగి స్వదేశానికి వెళ్లిపోతారు. అక్కడ పుట్టిన పిల్లలకు యథావిధిగా పౌరసత్వం లభిస్తుందని ఈ నాటకానికి తెరతీశారు. దీనినే 'బర్త్ టూరిజం' గా పేర్కొంటారు. ఇకపై దీనికి బ్రేక్ పడనుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 30 దేశాలు జన్మతః పౌరసత్వ హక్కు కల్పించినప్పటికీ తర్వాత కాలంలో ఐర్లాండ్, న్యూజిలాండ్ వంటికొన్ని దేశాలు వాటిని రద్దు చేసుకున్నాయి. విమానాల్లో ప్రయాణించే గర్భిణులు ప్రసవిస్తే అటువంటి శిశువుకి 21 ఏండ్లు నిండే వరకు ఆ సంస్థకు చెందిన విమానాల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం ఉన్నది. అటువంటి పిల్లలకు కొన్ని విమానయాన సంస్థలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాయి. ఆకాశంలో పుట్టిన ఈ పిల్లలకు గగనతల పౌరసత్వ హక్కును కల్పించాలా? లేదా, జన్మించిన స్థల పరిధి ఏ దేశానికి సంబంధించినది అయితే ఆ దేశానికి సంబంధించిన పౌరసత్వం కల్పించాలా అనే విషయంపై ఆయా దేశాలు నిర్ణయం తీసుకుంటాయి. అమెరికా భూభాగం మీదుగా ప్రయాణించే విమానంలో పుట్టిన పిల్లవాడు అమెరికా పౌరసత్వాన్ని పొందుతాడు. ప్రస్తుతానికైతే ఇండియా సహా అన్ని దేశాల్లో విమానయాన సంస్థలు ఆరో నెల నుంచే గర్భిణులను విమాన ప్రయాణానికి అనుమతించడానికి సుముఖత చూపడం లేదు.

## మాష్టి- 45 కుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా దంతనపల్లి చిన స్వామి



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం అధ్యక్షునిగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం హైదరాబాద్ లోని ఉప్పుల ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్నిక జరుగగా 33 జిల్లాల వారు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, సారయ్య స్వామి, సురేష్, రవిలను ఎన్నుకున్నారు.

## పెద్దపల్లి జిల్లాను టీబి రహిత జిల్లాగా మార్చాలి



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: పెద్దపల్లి జిల్లాను టీబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి పిలుపునిచ్చినట్లు టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. గురువారం రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దపల్లి పట్టణ ఆరోగ్య మందిర్ తిలక్ నగర్, కమ్మరివాడలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. పెద్దపల్లి టిబి రహిత పట్టణంగా ప్రతి ఒక్కరి భాగ్యస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ కె.వి సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల మందులను అందిస్తుందని తెలిపారు. బాధితుల నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ మమత, నోడల్ పర్సన్ లక్ష్మి, ఏ.ఎన్.ఎం సంతోష, ఆశలు శ్రీమతి మాలతి వాణి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ఖైదీలకు ఉపాధి - జైలుకు ఆదాయం?




కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: పూజలకు ఉపయోగించి పూలు, వాడిపోయి పనికిరాని పూలు సువాసనలు వెదజల్లే అగరుబత్తులుగా మారుతున్నాయి. పుష్పాలతో అగరుబత్తీలు తయారు చేసే సరికొత్త ఒరవడికి జైళ్ల శాఖ శ్రీకారం చుట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో వాడిన పూలతో అగరబత్తులు తయారు చేయాలని జైళ్ల శాఖ సంకల్పించి ప్రయోగాత్మకంగా కరీంనగర్ జిల్లా జైలులో ప్రారంభించారు.తయారు చేస్తున్న అగరు బత్తుల తయారీకి వాడిన పూలు, ఇతర పదార్థాలు వాడుతున్నారు. అత్తుక్కోవడానికి యారయార పౌడర్, మండడానికి రాళం పొడి (కర్పూరం పొడి), చెక్కపొడి, పూలను ఎండబెటి పౌడర్ కలుపుతున్నారు. ఖైదీలతో మ్యానువల్ మిషన్ ద్వారా రోజుకు 2500 నుంచి 3000 వరకు అగరుబత్తులు తయారు చేయిస్తున్నారు. భవిష్యత్తులో ఆర్డర్లు పెరిగితే ఆటోమేషన్ మిషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని జైళ్ల శాఖ భావిస్తుంది. జైలుతో తయారు చేసే ప్యాకెట్ లో 65 నుంచి 70 అగరుబత్తులు ఉంటుండగా, ప్యాకెట్ ధర రూ.50 ఉంటుందిజైళ్లశాఖ ఆధ్వర్యంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులలో రసాయనాలు వాడకుండా సహజసిద్ధంగా తయారు చేస్తుండడంతో చాలా మంది వాడుతున్నారు. అగరుబత్తులు కూడా రసాయనాలు, ఇతరత్రా ఏమీ కలపకుండా ఆలయాల్లో పూజకు వినియోగించిన పూలను సేకరించి వాటితో తయారు చేస్తున్నారు. వాడిన పూలను ఎండబెట్టి, పొడి చేసి వాటితో సహజమైన పదార్థాలు కలిపి అగరబత్తులు తయారు చేస్తున్నారు. ఆలయాల నుంచి పూల సేకరణకు దేవాదాయశాఖ నుంచి అనుమతి తీసుకోనున్నట్లు తెలిసింది.ఇటీవల కరీంనగర్ జైలు సందర్శనకు వచ్చిన జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా అగరుబత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ పమేలా సత్పతికి జైలులో తయారైన అగరుబత్తులు అందజేశారు. వీటిని మార్కెట్ లో ప్రవేశపెట్టడంతో పాటు ఇతర జైళ్లలోనూ అగరుబత్తుల తయారీ కేంద్రాలు ప్రారంభిస్తామని, వీటికి మంచి డిమాండ్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే విద్యాసంస్థలకు బెంచీలు, డెస్క్ లు, షాంపులు, సబ్బులు, ఫినాయిల్, ఇంట్లో ఉపయోగపడే వస్తు సామగ్రి, తదితర వస్తువులను జైళ్ల శాఖ ఖైదీలతో తయారు చేయిస్తుంది. కరీంనగర్ తో పాటు అన్ని జైళ్లలో వస్తువుల తయారీతో పాటు పెట్రోల్ బంక్ నిర్వహిస్తూ ఖైదీలకు ఉపాధి చూపించడంతో పాటు ఆదాయం సమకూర్చుకుంటుంది. మార్కెట్లో లభించే వస్తువులతో పోల్చితే తక్కువ ధర ఉండడం, నాణ్యత పాటించడంతో జైళ్లలో తయారైన వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది.రాష్ట్రంలోనే మొదటగా కరీంనగర్ జైలులో వాడిన పూలతో అగరు బత్తులు తయారీ జరుగుతుందని జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆలయాల్లో పూజలకు ఉపయోగించిన వాడిపోయిన పూలను సేకరించి ఎండబెట్టి, సహజ సిద్ధమైన పదార్థాలు కలుపుతూ అగర్ బత్తులు తయారు చేస్తుండడంతో ఆధరణ లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోగాలు చేసి ఖైదీలకు ఉపాధి కల్పించడంతోపాటు ఆదాయాన్ని పెంచుకొని ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు తెలిపారు.

## పీ డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్రం అజయ్ ఎన్నిక



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: పీ డి ఎస్ యు విలీనం సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు గుర్రం అజయ్ కృత్ఞతలు తెలిపాడు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా కేంద్రంలో రెండు పి డి ఎస్ యు, ల విలీనం జరిగిదని,సభలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిస్తున్న నిరంకుషత్వాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలు చేసేందుకు కట్టుబడి ఉంటానన్నారు.విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పీ డి ఎస్ యు సంఘమని తెలిపాడు గత మూడు సంవత్సరాలు విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్, విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి తన స్వలభాల కోసం తన అధికార వాంఛ కోసం పనిచేస్తున్నాడని విమర్శించాడు 6 గ్యారంటీల అమలు చేస్తానని చేయకుండా, రాష్ట్ర బడ్జెట్ ను విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ, ఇప్పటివరకు విద్యారంగంపై నరైన మొత్తంలో బడ్జెట్ను ప్రవేశిక పెట్టకపోవడం విచారకరమన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ, ప్రభుత్వ పాఠశాలలపై, కళాశాలలపై దూర దృష్టి పెడుతూ, ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేస్తున్న పరిస్థితి కళ్ళముందు కనపడుతుందని విమర్శించాడు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ల, ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశాడు.లేనియెడల ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించాడు.

పొట్టు తీసిన శనగపప్పుతో అనేక పిండి వంటలు తయారు చేసి తింటున్నాం. దీని వల్ల రోగాల బారిన పడుతున్నాం. కానీ నల్ల శనగలను పొట్టు తీయకుండానే తినాల్సి ఉంటుంది. నల్ల శనగల పొట్టులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే నల్ల శనగలను రోజూ ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు వీటిని తింటే పలు రోగాలను నయం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నల్ల శనగలను తింటే అసలు ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.గుండె ఆరోగ్యంగా ఉంటుంది..: నల్ల శనగలను పొట్టుతో సహా తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం తగ్గుతుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. నల్ల శనగల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం తగ్గిస్తుంది. దీంతో గుండె పనితీరు మెరుగు రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరుకు..: నల్ల శనగలను తినడం వల్ల మన శరీరం న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్పత్తి చేస్తుంది. ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. చురుగ్గా పనిచేస్తారు. ఉత్తేజంగా ఉంటారు. అలాగే ఈ శనగల్లో ఉండే మెగ్నిషియం నాడులను సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో నరాల బలహీనత, వెన్ను నొప్పి, మెడ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఈ శనగల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో డ్యామేజ్ అయిన చర్మ కణాలు పునరుద్ధరించబడతాయి. కణాలు పునరుత్తేజం చెందుతాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు.



శిరోజాల ఆరోగ్యానికి..: నల్ల శనగల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తుంది. దీంతో కణాలు రక్షించబడతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. అలాగే శిరోజాలను ఒత్తుగా పెరిగేలా చేయడంలోనూ నల్ల శనగలు ఎంతో ఉపయోగపడతాయి. వీటిని రోజూ తినడం వల్ల వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువు తగ్గేందకు సైతం నల్ల శనగలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు నల్ల శనగలను రోజువారి ఆహారంలో తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని తింటే షుగర్ లెవల్స్ సైతం అదుపులోకి వస్తాయి. ఇలా నల్ల శనగలు అనేక లాభాలను అందిస్తాయి. కనుక వీటిని రోజూ తినడం మరిచిపోకండి.



చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలతో గురువారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ చెప్పిన సత్యం ,అహింస, శాంతియుత మార్గంలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగానంద్ రెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి , మేక లక్ష్మణ్, వీర బత్తిని ప్రసాద్,నక్క అనిల్, హరినాథ్ ,ఎండి ఈమామ్, అల్లూరి రాజేశ్వర్రెడ్డి,కొండపత్తిని అనిల్, పృథ్వీరాజ్ ,జాఫర్ , నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ కోలిపాక సుజాత. బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ. భారత దేశం స్వతంత్ర సంగ్రామంలో జాతిని జాగృతం చేస్తూ శాంతి యుత మార్గం లో ఉప్పు సత్యా గ్రహం క్విట్ ఇండియా విదేశీ వస్తూ బహిష్కరణ ఇలా అనేక పోరాటాలు శాంతి మార్గం లో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చి నేడు జాతి పిత గా శాంతి దూత గా భారత దేశ ప్రజలచే కీర్తించ బడుతూ ప్రపంచ ప్రజలకు వారు చూపిన అహింస శాంతి మార్గం సత్య మార్గాలు ఆచరణీయం అనుసర నియం అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సూతారి లక్ష్మన్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మక రాజేష్, కల్యాణి సింహ చలం, దాసరి సాంబ మూర్తి, చుక్కల శ్రీనివాస్, మహ్మద్, గడ్డం శేఖర్, బాబు మియా, గడ్డం శ్రీనివాస్, అడేపు రవి, నజిముద్దిన్, గుండేటి శంకర్, మాలం మదు, దశరథం, దాసరి విజయ్, అల్లి శంకర్, కీర్తి నాగరాజు, పత్యం రాజు, లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి రోడ్డు ప్రమాదాలు నివారించండి



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు రోడ్డు ప్రమాదాలు నివారించాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. గురువారంరామగిరి మండలం కల్వచర్ల గ్రామం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి 3వ, 4వ, 5వ తరగతుల విద్యార్థిని, విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి కమాన్ పూర్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బైక్ పై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కారు ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ తప్పని సరిగా వాడాలని, రోడ్డు పై వెళ్ళే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి స్థానిక పోలీస్ వారికి సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు పాటల ద్వారా, నృత్యాల ద్వారా తెలియ జేశారు. ఈ కార్యక్రమం నకు 5వ తరగతి చెందిన రిశ్విక్ అనే అబ్బాయి యమ ధర్మరాజు వేషం లో ఆకట్టుకున్నాడు. హెల్మెట్ లేకుండా వచ్చు ప్రయాణికులను యమ ధర్మరాజు "నిన్ను నరకానికి తీసుకెళ్తా మానవ" అనే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి కమాన్ పూర్ ఎస్సైకొట్టె ప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కృష్ణవేణి విద్యార్థులు చాలా బాగా వివరించారని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయుటలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందు వరుసలో వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, కమాన్ పూర్ ఎస్సై రవళి మేడం, డైరెక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ కి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: సత్యాగ్రహమే ఆయుధంగా జాతిపిత దేశానికి అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు అన్నాడు.మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ,అహింసా మార్గంలో పోరాడి యావత్తు భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన వ్యక్తి మహాత్ముడని కొనియాడాడు.ప్రపంచానికి సత్యం అహింస దారి చూపిన మహనీయుడు జాతిపితని, అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేదించవచ్చని నిరూపించిన నాయకుడు మహాత్ముడన్నాడు.వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి, ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్ముడు కాంగ్రెస్ పార్టీకి చెందినందుకు మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నాడు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డ్ మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబురావు, పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య,ఇస్లావత్ పద్మాబాయి,ఆడెపు రమాదేవి,పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్,నాడెం నాగేశ్వర్, పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,1వ డివిజన్ ఇన్చార్జ్ లకార్స్ రమేష్,16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపెల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయి పటేల్,బైరి కృష్ణ, కొల్లూరి రాజు, నాగెల్లి సారంగం,ధోని చేరాలు, కొప్పు గాంధీ, వరంగంటి విక్రమ్ సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పదోన్నతుల ద్వారానే గుర్తింపు, బాధ్యత, ఉత్సాహం

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు శుభాకాంక్షలు తెలిపిన సీపీ

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమీషనరేట్ అర్మడ్ విభాగం లో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ లు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా అట్టి అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి



క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏ సి పి సుందర్ రావు, ఆర్ ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతు పాపం సర్కారుదే



- క్వింటా మిర్చి ధర రూ.25 వేలకు కొనుగోలు చేయాలి
- తెలంగాణలో రూ.13 వేలకు కొనే దిక్కులేకపోవడం దారుణం
- వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మిర్చి కొనుగోళ్లు చేపట్టాలి

మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: తెలంగాణ రాష్ట్రంలో మిర్చి ధర దయనీయ స్థితికి పడిపోవడానికి రాష్ట్ర సర్కారు అవలంభిస్తున్న విధానమే అసలు కారణమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ విమర్శించారు. ఉత్పత్తి పెరగడమో, అంతర్జాతీయ మార్కెట్‌లో ధర తగ్గడమో కారణం కానేకావని ఉద్ఘాటించారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు పాపమేనని దుయ్యబట్టారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను ఆయన గురువారం ఉదయం సందర్శించారు. భారీ ఎత్తున అమ్మకానికి తరలివచ్చిన మిర్చి బస్తాల నడుమ నడుచుకుంటూ మార్కెట్ అంతటా కలియ తిరిగారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వివిధ ప్రాంతాల నుంచి మిర్చిని అమ్మకానికి తెచ్చిన రైతులతో మాట్లాడి వారి గోడును స్వయంగా విన్నారు. ఎకరాకు 35-40 క్వింటాలు సాధరణ దిగుబడి వచ్చేది. ఇప్పుడు 15-25 క్వింటాలు మాత్రమే వస్తోందని అన్నారు. ఎకరాకు రూ.1.5 లక్షల పెట్టుబడిని మిరప పంటపై ధార పోశానని ప్రస్తుతం మార్కెట్‌లో ధర చూస్తే కంటిపై కునుకు కూడా రావడంలేదన్నారు. ప్రభుత్వంపై పోరాడి మద్దతు ధర సాధించుకోవాలన్నారు. మిర్చి పంటకు ఇంతగా ధర దిగజారుడు తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడా లేదని మూడ్ శోభన్ స్పష్టం చేశారు. గత సంవత్సరం క్వింటా మిర్చి ధర రూ.24 వేలు పలుకిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో మాత్రం రూ.13 వేలకు కూడా కొనుగోలు చేసే దిక్కులేకపోవడం దారుణమన్నారు. జిల్లాలో మిర్చి ధర దారుణంగా పతనమైందని తెలిపారు. వ్యాపారులు, దళారులతో అధికారులు కుమ్మక్కై మిర్చి రైతును చిత్తు చేస్తున్నారని విమర్శించారు. ధర పతనమై దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులను కనీసం ఓదార్చే తీరిక కూడా అధికార పార్టీ నేతలకు లేకుండా పోయిందన్నారు. దీన్ని బట్టి దళారులకు ప్రభుత్వమే కొమ్ముకాస్తుందన్న విషయం తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర లేక పంటను కోల్డ్ స్టోరేజీలో దాచుకుందామన్నా అందులోనూ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లే తిష్ట వేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మిర్చి ధర పతనమవడానికి ఉత్పత్తి పెరగడమో, అంతర్జాతీయ మార్కెట్‌లో ధర తగ్గడమో కారణం కాదని ప్రభుత్వం దళారీ వ్యవస్థకు కొమ్ముకాయడమే అసలు కారణమని దుయ్యబట్టారు. ఇప్పటికి మిర్చి రైతులు బలవన్మరణం పొందారని.. రైతుల కష్టాలు, కన్నీళ్ల గురించి ఏ ఒక్కరూ మాట్లాడకపోవడం సోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళారీ వ్యవస్థను నివారించడంతో పాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని డిమాండ్ చేశారు. కోల్డ్ స్టోరేజీల్లోనూ తనిఖీలు నిర్వహించి రైతుల పంట మాత్రమే నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చి ధర విషయంలో రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని మూడ్ శోభన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనీస మద్దతు ధర కల్పించేందుకు తక్షణమే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మిర్చిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎప్పటిలాగే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ ఇకన్నైనా దిగిరాకుంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, అధ్యక్షుడు గునిగంటి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, పల్లా ప్రభాకర్ రెడ్డి, బయ్యా సోమన్న, నిరుటి జలంధర్, కట్ల కృష్ణయ్య, బానోత్ రమేష్, వెంకన్న, కులగుజ్జు రాంమూర్తి, ఆంగోత్ ఇస్లా, రామసాని రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యదార్థవాది తెలుగు దినపత్రిక


# కొత్త ప్రాజెక్టులో వరలక్ష్మీ శరత్‌కుమార్



తమిళ కథానాయిక వరలక్ష్మీశరత్‌కుమార్ మరో కొత్త ప్రాజెక్టులో నటించబోతున్నారు. ఆమె తండ్రి శరత్‌కుమార్ తమిళ ఇండిస్ట్రీలో కథానాయకుడు. తండ్రి వారసత్వాన్ని అందుకున్న ఆమె తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో పలు సినిమాలు చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. కెరీర్ ప్రారంభంలో కథానాయిక పాత్రలు పోషించారు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో విభిన్న పాత్రలను పోషిస్తున్నారు. గతేడాది సంక్రాంతికి విడుదలైన 'హనుమాన్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపే వచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా ఆమె అవకాశాలు వస్తున్నాయి. కొత్తగా ఆదిపర్వం మూవీ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో మరో ప్రాజెక్టులో ఆమె నటించనున్నారు. సైకాలజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

# హరిహరవీరమల్లుతో స్టెప్పులు.. పవన్ కల్యాణ్‌తో డ్యాన్స్ చేసే టాలీవుడ్ భామలు వీళ్లే..!




టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబో తున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది. అంతే కాదు ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్‌మరోసారి ఈసాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబో తున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతు ందని సమాచారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపో యేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.




# రాజమౌళి సినిమాలో విలన్‌గా?



రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా పాన్ వరల్డ్ అడ్వెంచరస్ మూవీ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే హైదరాబాద్‌లో షూటింగ్ మొదలైంది.

ఈ సినిమాలో వివిధ భారతీయ భాషలకు చెందిన అగ్రతారలతో పాటు హాలీవుడ్ స్టార్స్ కూడా నటించనున్నారని వార్తలొస్తున్నాయి. ముఖ్యంగా ప్రతినాయకుడి పాత్రను ఎవరు పోషిస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది.రాజమౌళి తన సినిమాల్లో విలన్ పాత్రల్ని అత్యంత శక్తివంతులుగా చూపిస్తుంటారు.

ఈ నేపథ్యంలో విలన్ క్యారెక్టర్ ఎవరనేది అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటించనున్నారని ప్రచారం జరుగుతున్నది. తాజాగా ఈ వార్తలపై ఆయన స్పందించారు.

'ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అన్నీ ఫైనలైజ్ అయ్యాక చిత్రబృందం ఆ వివరాలను మీతో పంచుకుంటుంది' అని సమాధానమిచ్చారు. దీంతో ఆయన ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రను పోషించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. రాజమౌళి-మహేష్‌బాబు సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు జాన్‌అబ్రహమ్ పేరును కూడా పరిశీలిస్తున్నారని మంబయి సినీ వర్గాల్లో వినిపిస్తున్నది.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తాం

## కోటిలింగాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని, ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రానున్న మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెగా కంపెనీ నిర్మిస్తున్న బట్టలు మార్చుకునే షెడ్, టాయిలెట్లు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శైలెందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టాయిలెట్లు, బట్టలు మార్చుకునే షెడ్ నిర్మిస్తున్నందుకు మెగా కంపెనీని అభినందిస్తున్నామని, దానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న మేము సహకరిస్తామని,సాధారణంగా ఏ ప్రాంతంలోనైనా ఒక ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే సిఎస్ఆర్ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనను కేటాయించాలని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిధులను మెగా కంపెనీ యాజమాన్యం ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి, కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ క్షేత్రాల అభివృద్ధికి కేటాయించాలని కోరుతున్నామని, ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకై ప్రచారం ప్రారంభం



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులు గురువారం రానున్న విద్యా సంవత్సరానికి (2025 -26) గాను అడ్మిషన్లకై మంథని డివిజన్ లో ఉన్న మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు, మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు, ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలికల కళాశాల, దడియాపూర్ మోడల్ స్కూల్ లకు వెళ్లి అక్కడి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులను కలుసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో చేరాలని కాలేజీలో ఉన్న కోర్సులు, సౌకర్యాల గురించి కొత్తగా వచ్చిన బి.ఎఫ్.ఎస్ .ఐ కోర్సుల గురించి విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ కళాశాల మంథని ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో అధ్యాపకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జై కిషన్ ఓజా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలు అనుసరించే మోసాలను నమ్మవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి సదుపాయాయాలను ఉపయోగించుకోవాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, డిగ్రీ కళాశాల మంథని దోస్త్ కన్వీనర్ కృష్ణ, సిహెచ్ పరిషయ్య, డాక్టర్. లక్ష్మీనారాయణ, సతీష్, ముకుందం , అమర్నాథ్, మానస, రజిత, ఫర్జానా, కృష్ణ, శ్వేత బిందు, సహజ పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందినట్లు పెగడపల్లి ఇంచార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవీందర్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన ప్రకారం.... జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన పచ్చిమట్ల మల్లయ్య గౌడ్ వయస్సు 55 సంవత్సరాలు గల వ్యక్తి అప్పుల బాధతో ఉరి వేసుకొని గురువారం మృతి చెందినట్లు పెగడపల్లి ఇంచార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తెలిపారు. మృతుడు ఉపాధి నిమిత్తం బొంబాయి వెళ్తూ వస్తూ ఉండేవాడని, అప్పులు అధికం కాగా తనకు గ్రామంలో ఉన్న ఎకరం వ్యవసాయ భూమిని అమ్మిన అప్పు తేరలేదని మనస్థాపం చెందిన పచ్చిమట్ల మల్లయ్య గౌడ్ తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు, ఉన్నట్లు తెలిపారు.

# పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 30: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విద్యార్థులకు అనుభవ పూర్వక శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్ పాత్ లు, స్పీడ్ బ్రేకర్స్, నో ఎంట్రీ, వన్ వే నీ గురించి వివరించే చిత్రాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులను బ్యాచ్ ల వారీగా ఈ పార్కు కు తీసుకొచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉచితంగా ఇక్కడకు తీసుకురావాలన్నారు. దీంతో రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో విద్యార్థులకు తెలుస్తుందన్నారు. ఈ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన పార్కులో తెలుసుకున్న విషయాలను ఆచరించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాధాన్యతను ఇళ్లకు వెళ్లి తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మండలాల్లోని ప్రతి పాఠశాల విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడకు తీసుకొస్తే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నుంచి బస్సులో తీసుకొచ్చి.. మళ్లీ బస్సులో నే వారి పాఠశాల వద్ద దించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ పురుషోత్తం, డీటీఓ చక్రవర్తి శ్రీకాంత్, డీఈఓ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, ఎంవీఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.